క్లుప్తంగా

వైభవంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణ తంతును పూర్తిగావించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

నడిగూడెం : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నడిగూడెం ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు భద్రత ఉంటుందని తెలిపారు. మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. మండపాల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా కమిటీ సభ్యులదే బాధ్యత అని హెచ్చరించారు.

ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటుపై సమీక్ష సమావేశం

మునగాల : మండలంలోని తాడువాయి శివారులో గల గురప్ప వాగుపై ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటుపై గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్.. ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ ఏఈల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగా, బుధవారం ఎమ్మెల్యే పద్మావతి వాగుపై బ్రిడ్జిని పరిశీలించి ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

నడిగూడెం : బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు బండారు కవిత కోరారు. గురువారం మండల పరిధిలోని రత్నవరంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీలో భాగస్వాములు కావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ఉపాధ్యక్షురాలు బండారు శోభారాణి, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో నిరసన



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోదకాలు, సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో లేకపోవడంపై గురువారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తక్షణమే మందులు తెప్పించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకీరామాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, తాళ్లూరి ప్రసాద్, లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి సాయుధ పోరాట వారోత్సవాలు

నేరేడుచర్ల : జిల్లాలో ఈనెల 11వ తేదీ నుంచి 17 వరకు నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. గురువారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు రావుల సత్యం, సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, చిలకరాజు శ్రీను, వెంకట్ తదితరులు ఉన్నారు.

రావిచెట్లే కొట్టుకుపోయేట్టు..

కళ్లకు కట్టినట్లు వరద మిగిల్చిన ఆనవాళ్లు



చెరువు కట్టపై పడిన గండి

చిలుకూరు: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల భారీ వర్షంతో చెరువు తెగి వరదతో ధ్వంసమైన వాటి ఆనవాళ్లు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. చెరువు కట్ట నాలుగు చోట్ల తెగి పెద్ద మొత్తంలో నష్టాన్ని మిగిల్చింది. నారాయణపురం –సీత్లాతండా రోడ్డులో చెరువు కట్టకు గండి పడడంతో కట్టపై ఉన్న రెండు రావి చెట్లలో ఒక చెట్టు సుమారుగా రెండు కిలోమీటర్లు వరద ఉధృతికి కొట్టుకుపోయి తొగర్రాయి వద్ద తేలింది. మరో రావి చెట్టు చెరువు కట్ట గండి అంచున పడిపోయింది. రోడ్డు పూర్తిగా తెగి రాకపోకలు నిలిచిపోయాయి. సుమారుగా ఈ రోడ్డు కిలోమీటరు మేర పూర్తిగా ధ్వంసమైంది.

ఉపాధ్యాయులు.. సమసమాజ నిర్మాతలు



హుజూర్‌నగర్‌లో ఉపాధ్యాయులను సన్మానించిన కళాకారులు



గరిడేపల్లి : పొనుగోడులో సన్మానం పొందిన ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయులు సమసమాజ నిర్మాతలని రంగస్థల కళాకారుల సంఘం జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ అన్నారు. హుజూర్‌నగర్‌లో వృత్తిరీత్యా ఉపాధ్యాయులై ఉండి ప్రవృత్తి రీత్యా భజన మండలి సభ్యులుగా, కళాకారులుగా రాణిస్తున్న కొట్టు శ్రావణి, ఆకుల రజినీలను కళాకారులు గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కనకదుర్గా ఆలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు బాచిమంచి కొండయ్య, గాయకులు చప్పిడి భిక్షం, కన్వీనర్ ఆకుల రాము, రంగస్థల కళాకారులు గోపన బోయిన వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గోవిందు, శ్రీనివాసచారి, భద్రాచలం, నాగలక్ష్మి, రాము, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షేక్.జానిభాష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరక్కాయలగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని రిటైర్డు జీహెచ్‌ఎం అంకతి అప్పయ్య అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను గ్రామపెద్దలు, రిటైర్డు ఉపాధ్యాయులు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు హెచ్‌ఎం ఎండీ మైనుద్దీన్, హెచ్‌ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో..

మోతె : మండలంలోని సిరికొండలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.గోపాల్ రావు, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీను, శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ దోసపాటి యల్లయ్య, ప్రిన్సిపాల్ దోసపాటి రాములు, డైరెక్టర్ ఉప్పుల ఉప్పయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పూజోత్సవం

నేరేడుచర్ల : భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ, స్పందన జూనియర్ కళాశాలల్లో గురువారం గురు పూజోత్సవాన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ చిత్రపటానికి కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ యడవల్లి వెంకట్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆధికారులు శ్రీధర్, లింగారెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, సతీష్, ప్రభాకర్, కావ్య, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987– 88 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయుడు నర్సింహాచారిని సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, అంజలి స్కూల్ కరస్పాండెంట్ అలక సైదిరెడ్డి, మరియానంద స్కూల్ ప్రిన్సిపాల్ లూకాస్, పూర్వ విద్యార్థులు సత్యం, చంద్రయ్య, సైదయ్య, సురేష్, అశోక్ ఉన్నారు.

కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో..

కోదాడరూరల్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం గురు పూజోత్సవాన్ని (ఉపాధ్యాయ దినోత్సవ) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ మాట్లాడారు. ఉపాధ్యాయులు అందిందే విద్యాబుద్ధులే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాదులని అన్నారు. అనంతరం పలువురు సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు ఉన్నారు.

నారాయణపురంలో..

చిలుకూరు : మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు వై.వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ పాఠశాలలో ఉపాధ్యాయులు జి.సృజన, ఎస్.ఆంజనేయులు, ఉప్పుల యాదగిరిరెడ్డిలను పాఠశాల కరస్పాండెంట్ కె.కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ సతీష్ సత్కరించారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

మునగాల : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని సాయిగాయత్రి విద్యాలయం ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొనుగోడు జెడ్పీహెచ్‌ఎస్‌లో..

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సకుమారి, కట్టా శ్రీను, ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, శ్రీనివాస్, నగేష్, మణికుమారి, కోటేశ్వరరావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కె.సలీమా, ఉపాధ్యాయులు కనకారావు, బాలరాజ్, లక్ష్మా, గోవింద్‌రెడ్డి, సైదులు, మస్తాన్, జానకిరాములు, పాల్గొన్నారు.

త్రిపురవరంలో..

మండలంలోని త్రిపురవరంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బోళ్ల శ్రీదేవి, ఉపాధ్యాయులు అపర్ణ, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రామారావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



హుజూర్‌నగర్‌రూరల్ : కరక్కాయలగూడెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రిటైర్డు జీహెచ్‌ఎం అప్పయ్య, తదితరులు



అనంతగిరి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మానం పొందిన ఉపాధ్యాయులు



హుజూర్‌నగర్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



మోతె : సిరికొండలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నేరేడుచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



చిలుకూరు : నారాయణపురంలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



అనంతగిరి : త్రిపురవరంలో..



కోదాడరూరల్ : సమావేశంలో మట్లాడుతున్న ఎంఈఓ ఎండీ సలీంషరీఫ్



మునగాల : న్యూప్రజ్ఞ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యాజమాన్యం



మునగాల : సాయిగాయత్రి విద్యాలయంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్

ఎండిపోయిన పత్తి, మిర్చి పంటల పరిశీలన



దొండపాడులో ఎండిపోయిన పంటల వివరాలు నమోదు చేసుకుంటున్న ఏఈఓ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలో వరదలకు నీరు నిలిచి పంటలు కుళ్లి ఎండిపోవడంతో సాక్షి దినపత్రికలో పత్తి, మిర్చి పంటలకు నష్టం అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు మండల వ్యవసాయ అధికారులు స్పందించారు. గురువారం మండలంలోని దొండపాడు, బుగ్గమాదారం గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పర్యటించి వర్షాలు, వరదలకు నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. పంట నష్టం నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఏఓ శశాంక్, ఏఈఓ దుర్గాభవాని చెప్పారు.

ఇసుక మేటలు వేసిన పొలాల పరిశీలన

మునగాల : మండలంలో ఆకుపాముల, ముకుందాపురం, బరాఖత్‌గూడెంలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద తాకిడికి గుర్రై ఇసుక మేటలు వేసిన వరి పొలాలను గురువారం కోదాడ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు, ఏఈఓ ఉషశ్రీ, రైతులు ఉన్నారు.

నారాయణపురంలో దరఖాస్తుల స్వీకరణ

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారులు పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీధర్ మాట్లాడుతూ పంటల నష్టంపై బాధిత రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు

పంట నష్టం వివరాల సేకరణ

మఠంపల్లి : మండలంలో వరదలతో జరిగిన పంట నష్టంపై వ్యవసాయ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. గురువారం రఘునాథపాలెంలో ఏఈఓ శ్రావ్య వరి, పత్తి పంటల నష్టంపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నాయిపాలెం వద్ద వేములూరు వాగులో కొట్టుకుపోయిన పొలాలకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ విస్తరణాధికారి సునీత క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి వివరాలు సేకరించారు. కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, ఈశ్వర్‌నాయక్, రవీందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పునరుద్ధరణ పనులు



రఘునాథపాలెంలో తాగునీటి పైపులైన్ల మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

మఠంపల్లి : మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరదలతో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీంతో గురువారం చౌటపల్లిలో, ఎస్సీ కాలనీలో రోడ్ల వెంట కంపచెట్లు, మట్టి దిబ్బలను తొలగించారు. రఘునాథపాలెంలోని లలితా సిమెంట్ పరిశ్రమ సమీపంలో గల మంచినీటి పైపులైన్లను మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శులు మద్దుల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాలి

హుజూర్‌నగర్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిన, గండ్లు పడిన చెరువుల పునరుద్ధరణ పనులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నెస్పీ 14వ నంబర్ కాలువ తెగడంతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ, గోపాలపురం, బట్టువానికుంట, చౌటపల్లి, మేళ్లచెరువు గ్రామాల్లోని చెరువులతోపాటు తదితర చెరువులపై వరద ప్రభావం పడిందన్నారు. దీంతో ఆయా చెరువుల కింద సాగు చేసిన పంటు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని, ఆయా చెరువులను సాగర్ నీటితో నింపాలని కోరారు. లింగగిరి చెరువు కట్టపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలన్నారు. పట్టణంలోని శివాలయం వద్ద నివాసాలు ఏర్పరుచుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అన్నారు. ఈమేరకు ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కంబా శ్రీనివాస్, కౌలు రైతుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సీపీఐ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, రైతులు వెంకటరాములు, అంజయ్య, సోమేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మేటలు, రాళ్ల కుప్పలను ప్రభుత్వమే తొలగించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : వరదలకు పంట పొలాల్లో ఏర్పడిన ఇసుక మేటలు, రాళ్ల కుప్పలను ప్రభుత్వమే తొలగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డగ్రామంలో గల నల్లచెరువు కింద వరదకు కొట్టుకుపోయిన పంట పొలాలను గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్ మండల వ్యాప్తంగా సుమారు వెయ్యి ఎకరాలకు పైగా పంట పొలాలు దెబ్బతిని రైతులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గోపాలపురం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం రహదారిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, చందాల భిక్షం, వెంకటనారాయణ, వీరబాబు, పర్వతాలు, రైతులు తదితరులు ఉన్నారు.

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయిలో క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కాగా, బహుమతులకు లయన్స్ క్లబ్ సభ్యుడు తాటికొండ జానకిరాంరెడ్డి రూ.15 వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ సరిత, హెచ్‌ఎంలు అలక సైదిరెడ్డి, శ్రీని వాస్, యాదగిరి, ఏసుపాదం, శ్రీనివాస్, అశోక్, భా స్కర్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి కోటాచలం

గరిడేపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో స్టాక్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గరిడేపల్లి సబ్ సెంటర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీహెచ్‌ఓ తీగల నరసింహ, స్టాఫ్‌నర్సు యశోద, ఫార్మసిస్టు కృష్ణ, ఏఎన్‌ఎం కవిత, సూపర్‌వైజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

నేరేడుచర్ల పీహెచ్‌సీ తనిఖీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా వర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. తదనంతరం బదిలీపై వెళ్లిన సూపర్ వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారినులు నాగిని, సౌమశ్రీ, సీహెచ్‌ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, హేమలత ఉన్నారు.



నేరేడుచర్ల పీహెచ్‌సీలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

రుణమాఫీ కుటుంబ నిర్ధారణలో జాప్యం

నేరేడుచర్ల : వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతుల కోసం చేపడుతున్న కుటుంబ నిర్ధారణ నమోదు సాంకేతిక సమస్యతో జాప్యం జరుగుతోంది. కుటుంబ నిర్ధారణ చేపట్టిన నాటి నుంచి రుణమాఫీ యాప్ సరిగా పని చేయకపోవడంతో నేరేడుచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ఆవరణలో దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, ఉద్యోగులు చంటి పిల్లలతో పడిగాపులు కాస్తున్నారు. అయితే యాప్‌లో రుణమాఫీ దరఖాస్తు ఫారం పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ కొంతసేపు యాప్ పనిచేయక మరి కొంతసేపు ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం ఏర్పడి ఆలస్యం అవుతోందని రైతులు అంటున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యాప్ సేవలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోని కుటుంబ నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.



నేరేడుచర్లలో కుటుంబ నిర్ధారణ కోసం వేచి ఉన్న రైతులు

రైతుల నుంచి రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

మునగాల : రేషన్‌కార్డు లేక రుణమాఫీ కాని రైతుల నుంచి గురువారం మునగాల మండలంలోని ఆకుపాముల గ్రామంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మేడిశెట్టి ఉషశ్రీ, మాచర్ల రమ్యతేజ, చిక్కుల భవాని, బాణోతు నాగు పాల్గొన్నారు.

లేబర్ ఇన్సూరెన్స్‌తో ఆర్థిక భరోసా

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

సూర్యాపేట : కార్మికుల కుటుంబాలకు లేబర్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. గురువారం పట్టణంలోని కార్మిక కార్యాలయంలో కోదాడ మున్సిపాలిటీ, బాలాజీనగర్‌కు చెందిన గంట అంజయ్య అనే లారీడ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో అతడి లేబర్ ఇన్సూరెన్స్ కలిగిఉండడంతో అంజయ్య భార్య రాజ్యానికి ప్రభుత్వ నుంచి మంజూరైన రూ.2లక్షలు, కుమారుడికి రూ.లక్షా 10వేలు, కుమార్తెకు రూ.3లక్షలు మొత్తం కుటుంబానికి రూ.6.10లక్షల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల చట్టంపై అధికారులను పలు వివరాలను అడిగారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్‌కుమార్, సందీప్, విజయలక్ష్మి, అర్షద్, శ్రీనివాస్, షరీఫ్ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

హుజూర్‌నగర్ : పోషకాహారంపై తల్లులకు అవగాహన ఉండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్.సోమమ్మ అన్నారు. హుజూర్‌నగర్‌లోని 5వ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో బరువు తక్కువగా ఉండి బాధపడుతున్న పిల్లల గృహాలను పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా గురువారం సందర్శించి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్ ఆకుల రజిని, ఆశా కార్యకర్తలు సుజాత, నిర్మల, ఆయా ఉమ, ఏఎన్‌ఎం లలిత, పాల్గొన్నారు.